క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చేయూత

సారంగపూర్: మండలంలోని హనుమాన్‌తండాలో రాథోడ్ కబీర్, కరణ్‌లకు చెందిన ఇళ్లు బుధవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కాలిపోయాయి. ఈవిషయం తెలుసుకున్న నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చారు. ఎమ్మెల్యే నిత్యావసర సరుకులు, దుస్తులు సమకూర్చగా బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్ బాధితులకు గురువారం అందజేశా రు. తిరుమలచారి, సాహెబ్‌రావు, కొరిపెల్లి రాజు, కరుణసాగర్, ఎంపీటీసీ రాజు, గో కుల్, సంతోష్, సురేందర్ తదితరులు ఉన్నారు.

మాతృభాషా దినోత్సవం


విద్యార్థులతో ఉపాధ్యాయులు

సోన్: మాతృభాషతోనే మనసులోని భావాలను చక్కగా వ్యక్తీకరిస్తామని మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాలం విద్యాసాగర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని గురువారం 'మాతృభాష తెలుగు' అనే అంశంపై ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ని ర్వహించారు. ప్రతిభ కనబర్చిన ఎ.శృతి, స మత, ఆర్.మాధురి, గీతికలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోతన్న, ఉషారాణి, శ్రీనివాస్‌రెడ్డి, సాయారెడ్డి, లక్ష్మణ్, రమేశ్, గంగాధర్, సంపూర్ణ ఉన్నారు.

'అల్లోల'కు పరామర్శ

నిర్మల్‌టౌన్: మండలంలోని ఎల్లపల్లిలోని వారి నివాసంలో గురువారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు పరామర్శించారు. ఇటీవల ఐకేరెడ్డి సోదరుడు హనుమంతరెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా వారి మృతికి కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

లోకేశ్వరం: మండలంలోని ఎడ్దూర్‌లో నూతనంగా నిర్మించిన మహాదేవ ఆలయంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి గురువారం పూజలు చేశారు. శివలింగం ప్రతిష్ఠాపనలో వారు పాల్గొన్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాం సుందర్, పీఏ సీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, ప్రశాంత్, లక్ష్మణ్‌పటేల్, సాయిలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఖానాపూర్: కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఖానాపూర్ మండలానికి చెందిన మెస్రం నర్సు, మెస్రం హరి, చిలుకూరి మురళి, కొంపల్లి లత కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

సన్మానం


సభ్యులను సన్మానిస్తున్న నేతలు

సోన్: మండలంలోని కడ్తాల్‌లో గ్రామానికి చెందిన గల్ఫ్ కమిటీ సభ్యులు రూ.8లక్షలతో వీరాంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గురువారం బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి వి.సత్యనారాయణగౌడ్ విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం గల్ఫ్ కమిటీ సభ్యులు సాయినాథ్, గంగన్న, నవీన్‌ను సన్మానించారు. ఫణీందర్‌రావు, రాజనర్సయ్య, గంగాదాస్, సర్వేశ్, భీమన్న, గంగన్న, సాయన్న, నవీన్ పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

కుంటాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశానికి మార్చి 2 వరకు గడువు పెంచినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

24న కల్యాణం

సోన్: మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈ నెల 24న శనివారం వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలా స రం లింగన్న ఓ ప్రకటనలో తెలిపారు. కల్యాణ వేడుకలకు భక్తులు తరలిరావాలని కోరారు.

అడెల్లి ఆలయంలో పూజలు

సారంగపూర్: మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయంలో గురువారం కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణక్క ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సారంగపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. పార్టీ, ప్రజలు అవకాశమిస్తే వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తానని అన్నారు. భీంరావు, నాగారావు, భూమన్న, సురేశ్, తేజు, నాగభూషణ్‌రావు ఉన్నారు.

చెక్‌డ్యాంలతో తీరిన కష్టాలు

- వాగులో నిల్వనీటితో పెరుగుతున్న భూగర్భజలాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు


చామన్‌పెల్లిలో వాగు పక్కన సాగు చేసిన పంట


కనకాపూర్ వాగుపై చింతల్‌చాంద వద్ద నిర్మించిన చెక్‌డ్యాంలో నీరు

లక్ష్మణచాంద: వాగుల్లో పారే నీటికి అడ్డుకట్టగా నిర్మించిన చెక్‌డ్యాంల నిర్మాణంతో పంటలకు ప్రయోజనం చేకూరుతోంది. వాగు వృథా నీటికి అడ్డుకట్టగా చెక్‌డ్యాం ఉండటంతో.. అందులో నిలిచిన నీటిని మోటార్ల సాయంతో రైతులు పంటలకు మళ్లించుకుంటున్నారు. వాగుకు ఇరువైపులా భూగర్భజలాలు పెరగడంతో కర్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది వానాకాలంలో భారీవర్షాలు కురువడంతో వాగులు పొంగిపొర్లాయి. చెక్‌డ్యాంలు సైతం నిండుకుండలా మారాయి.

వరప్రదాయినిగా కనకాపూర్ వాగు

లక్ష్మణచాంద మండలంలోని కనకాపూర్ వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు రైతులను కష్టకాలంలో ఆదుకుంటున్నాయి. దీంతో వాగుకు ఇరువైపులా వరి పంటలు మెండుగా సాగు చేస్తున్నారు.మండలానికి వరప్రదాయినిగా నిలిచే కనకాపూర్ వాగు మండలంలోని కనకాపూర్, వడ్యాల్, నర్సాపూర్, బాబాపూర్, రాచాపూర్, పొట్టపెల్లి, లక్ష్మణచాంద, తిర్పెల్లి, చామన్‌పెల్లి, చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల మీదుగా ప్రవహిస్తూ చివరకు చింతల్‌చాంద–మునిపెల్లి గ్రామాల మధ్య గోదావరిలో కలుస్తుంది.

వాగుపై 11 చెక్‌డ్యాంలు..

మండలంలోని కనకాపూర్ వద్ద మంచిర్యాల జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జి నుంచి చెక్‌డ్యాంలు మండలంలో ప్రారంభమవుతాయి. కనకాపూర్ వద్ద, బాబాపూర్ రాజారాజేశ్వరస్వామి ఆలయం వద్ద, రాచాపూర్ సమీపంలో, పొట్టపెల్లి(కే) సమీపంలో, తిర్పెల్లి సమీపంలో, చామన్‌పెల్లి వద్ద, చింతల్‌చాంద వద్ద ఒకటి చొప్పున లక్ష్మణచాంద సమీపంలో, వడ్యాల్ వద్ద రెండు చొప్పున చెక్‌డ్యాంలు నిర్మించారు.

యాసంగి పంటకు నీరు..

కనకాపూర్ వాగుకు ఇరువైపులా మండలంలోని పలు గ్రామాల్లో అన్నదాతలు యాసంగిలో వరి పంట సాగు చేస్తున్నారు. వాగుకు ఇరువైపులా సుమారు 2500 ఎకరాల్లో వరి పంట పండిస్తున్నారు. కనకాపూర్, వడ్యాల్, నర్సాపూర్, బాబాపూర్, రాచాపూర్, పొట్టపెల్లి, లక్ష్మణచాంద, తిర్పెల్లి, చామన్‌పెల్లి, చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల రైతుల పంటలకు పుష్కలంగా నీరు లభిస్తుంది.

పెరిగిన భూగర్భజలాలు..

గతంలో వాగుపై చెక్‌డ్యాంలు లేకపోవడంతో ఏటా వేసవిలో వాగులో చుక్కనీరు ఉండేది కాదు. సమీప ప్రాంతాల్లోనూ భూగర్భజలాలు అడుగంటిపోయేవి. కానీ చెక్‌డ్యాంల నిర్మాణంతో మండలంలో సాగునీటికి ఢోకా లేకుండా పోయిందని రైతులు చర్చించుకుంటున్నారు. భూగర్భజలాలు పెరగడంతో బోరుబావుల నుంచి పుష్కలంగా నీళ్లు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యాసంగిలో వరి పండిస్తున్న



గతంలో యాసంగిలో పంటలు పండించేందుకు ఇబ్బంది పడేవాళ్లం. పలు మార్లు భూములను బీళ్లుగా కూడా వదిలేశాం. మా ఊరిలో కనకాపూర్ వాగుపై చెక్‌డ్యాం నిర్మించడంతో భూగర్భజలాలు పెరిగాయి. నాలుగెకరాల్లో వరి సాగు చేస్తు న్నా. ప్రస్తుతం నీటికి ఇబ్బంది లేదు. – మధు, చామన్‌పెల్లి

గతంలో నీళ్లు వచ్చేవి కావు



గతంలో వేసవికాలం ప్రారంభం కాకముందే కనకాపూర్ వాగులో నీరు ఇంకిపోయేది. భూగర్భ జలాలు తగ్గి బోరు బావుల నుంచి నీళ్లు తక్కువ వచ్చేవి. కానీ చెక్‌డ్యాంల నిర్మాణంతో నీటి నిల్వ శాతం పెరిగింది. దీంతో బోర్లలోంచి కూడా నీరు బాగానే వస్తుంది.

– గురాల లింగారెడ్డి, మునిపెల్లి

ఆలయాల అభివృద్ధికి కృషి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్


ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే రామారావ్ పటేల్

లోకేశ్వరం: ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. గురువారం మండలంలోని ఎడ్దూర్, పిప్రి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఎడ్దూర్‌లో దేవాదాయ శాఖ నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన మహాదేవ్ ఆలయంలో పూజలతోపాటు పిప్రిలో మురుగు కాల్వ పనులకు ఉపాధి నిధులు రూ.ఏడు లక్షలు మంజూరవగా.. భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిప్రి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు బద్దం గంగారెడ్డి, వట్టోలి సాయన్న, మంద భాస్కర్, విలాస్, పృథ్వీ, గంగాధర్, జీవన్, భోజారెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని తన నివాసంలో టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామారావుపటేల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్, కార్యదర్శి కూడాల రవి, భీమ సురేందర్, భైంసా అధ్యక్షుడు శ్రీహరి, కార్యదర్శి ఆకాశ్, గాయత్రి, తదితరులు ఉన్నారు.

అక్రమంగా రవాణా చేస్తే చర్యలు


మాట్లాడుతున్న తహసీల్దార్ శివరాజ్

ఖానాపూర్: పట్టణంతోపాటు మండల పరిధిలో ఇసుక, మొరం అక్రమంగా రవాణా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీత అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, నీటి పారుదలశాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి లేకుండా రవాణా చేస్తే ట్రాక్టర్, పొక్లెయిన్ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్‌కు రూ.5వేల జరిమానా, లారీకి రూ.25వేలు జరిమానా, తవ్వకాలు జరిపితే పొక్లెయినర్‌కు రూ.50వేల జరిమానా విధిస్తామని తెలిపారు. ఇసుక, మొరం అవసరమున్నవారు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించి అనుమతి తీసుకోవాలన్నారు. ఎంపీవో చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అబుల్ కలాంకు ఘన నివాళి


నిర్మల్‌లో నివాళులర్పిస్తున్న ఈశ్వర్, నేతలు


ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నేతలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మౌలానా అబుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ హాజరై అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఐఎం అధ్యక్షుడు అజీమ్, కౌన్సిలర్లు ఇమ్రాన్ ఉల్లా, నరహరి, పోశెట్టి, సలీం, కలం గుణం ఎడ్యుకేషన్ అండ్ యూత్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తొలివిద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నంసత్యం, నాయకులు హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. షబ్బీర్‌పాషా, శివరాజ్, మణిరాం, ఖలీల్, పరిమి సురేశ్, సలీంఖాన్, నిమ్మల రమేశ్, రఫీ, అఫ్సర్ తదితరులు ఉన్నారు.

సౌకర్యాలు కల్పించాలని వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంఐఎం నేతలు

నిర్మల్: ఈనెల 25న షబ్బెబారాత్ జాగారంతోపాటు వచ్చే రంజాన్ మాసం సందర్భంగా వసతులు కల్పించాలని ఎంఐఎం నేతలు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్‌కు విన్నవించారు. షబ్బెబారాత్ సందర్భంగా శ్మశానవాటికలు, మసీదుల వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడంతోపాటు పోలీసు బందోబస్తు కల్పించాలన్నారు. ఎండాకాలంలో రంజాన్ మాసం వస్తున్నందున నీటి వసతికి ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు అజీంబిన్ యాహియా, ప్రధాన కార్యదర్శి మజర్, కౌన్సిలర్లు ముజాహిద్ అలీ, సయ్యద్ అబ్రార్, రఫీఅహ్మద్ ఖురేషి, గఫార్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరావాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న గంగన్న

లక్ష్మణచాంద: సమసమాజ స్థాపనకు పని చేస్తున్న సీపీఐ(ఎంఎల్)–ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) రివల్యూషన్ ఇనిషియేటివ్ అనే మూడు విప్లవ పార్టీల విలీనం సందర్భంగా మార్చి 3న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని సీపీఐ(ఎంఎల్)–మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ నాయకులు ఎస్.గంగన్న పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ శ్రేణులు, ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పైడా సాయన్న, ఆశన్న, గంగాధర్, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'రైతుల సమస్యలపై కేంద్రం నిర్లక్ష్యం'


భైంసాలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ నేతలు

భైంసాటౌన్: రైతుల సమస్యల పరిష్కారంపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.రాజు ఆరోపించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద గురువారం మాట్లాడారు. కనీస మద్దతు ధర చట్టం కోసం ఉద్యమిస్తున్న రైతులను ముళ్ల కంచెలు, రోడ్లపై మేకులతో అడ్డుకుంటోందన్నారు. టీయర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడంతో శుభకరన్ అనే రైతు మృతి చెందాడని ఆరోపించారు. దీనికి కేంద్రమే బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి హరిత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ముత్తన్న, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గంగాధర్, సాయినాథ్, నిమ్మ రాజన్న, ప్రసాద్ ఉన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: పంటలకు మద్దతు ధర చట్టం అందించాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న పంజాబ్, హరియాణా రైతులపై పోలీసులు దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ అన్నారు. గురువారం పట్టణంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ దాడిని సీపీఐ(ఎంఎల్) తరఫున ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కాల్పులకు దిగిన పోలీసులపై హత్యానేరం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ

భైంసా: బాసర మండలం బిద్రెల్లి, టాక్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకం నిధులు రూ.10లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

ఖానాపూర్: మండలంలోని పాతఎల్లాపూర్ గ్రామంలో నిర్మించే సీసీ రోడ్డు పనులకు గురువారం కాంగ్రెస్ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నిమ్మల రమేశ్, చంద్రయ్య, తోట సత్యం, కంటం రవీందర్, రాజేశ్వర్, రాజు, రాజేందర్ తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని మాంజ్రి గ్రామంలో గురువారం ఉపాధిహామీ నిధులు రూ.నాలుగు లక్షలతో సీసీ రోడ్డు పనులకు పంచాయతీ కార్యదర్శి ఆనంద్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో హన్మాండ్లు, కిశోర్‌పటేల్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని ఎర్రగుంట గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.ఆరు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్ భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే బొజ్జు ఆదేశాల మేరకు పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. వైస్ఎంపీపీ రాజునాయక్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గుండ నరేశ్, చుంచు భూమన్న, వెంకటేశ్, రమేశ్, రాజేశ్, శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులున్నారు.

కుంటాల: మండలంలోని సూర్యాపూర్‌లో ఉపాధిహామీ నిధులు రూ.మూడు లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్ భూమిపూజ చేశారు. ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఎంపీటీసీ కవిత మోహన్, కార్యదర్శి రాజు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్


ఆపరేషన్ చేస్తున్న వైద్యురాలు స్వర్ణారెడ్డి

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో గురువారం వైద్యురాలు స్వర్ణారెడ్డి అరుదైన ఆపరేషన్ చేశారు. కొద్దిరోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్న నిరుపేద మహిళ కొడారి శోభకు పరీక్షలు నిర్వహించగా గర్భసంచిలో గడ్డలు ఉన్నాయని తేలింది. దీంతో సూపరింటెండెంట్ వంశీమాధవ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి గడ్డలను తొలగించారు. ఆపరేషన్‌లో అనస్తీషియా డాక్టర్ శిరీష్, సిబ్బంది సుజాత, విజయ, వెంకటమ్మ, శివ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం పంటలు పరిశీలన

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, దస్తురాబాద్, ఆకొండపేట గ్రామాల్లో ఆయిల్‌పాం తోటలను గురువారం ఏఈవో తిరుపతి సందర్శించారు. వ్యవసాయాధికారుల సూచనలు రైతులు పాటించాలన్నారు. అందులోని అంతర పంటలను క్లస్టర్ ఆఫీసర్ నవీన్‌తో కలిసి పరిశీలించారు.



తెలంగాణ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని టీఎన్జీవో భవన్‌లో గురువారం ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలపై జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్లాస్టిక్ నిషేధించి.. పర్యావరణాన్ని కాపాడాలని నాటికల రూపంలో అవగాహన కల్పించారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సంక్షిప్త వార్తలు

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

తానూరు: మండలంలోని కల్యాణి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. వాడవన, జౌలా(కే), కోలూరుతండా, మసల్గా, మసల్గాతండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొని వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. కోలూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లన్న విద్యార్థులను వంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు బాలాజీ, అజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రతిష్ఠాపన

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పట్టాభి రామాలయంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలు గురువారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా కృష్ణశిలతో తయారు చేయించిన ధ్వజస్తంభాన్ని క్రేన్ల సాయంతో ప్రతిష్ఠించి వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజారోహణ పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.

బాబా ఆలయంలో పూజలు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువా రం భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల మహిళలు పాదయాత్రగా ఆలయానికి తరలివచ్చా రు. బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

అంతర్గత మార్కులు పరిశీలన

తానూరు: మండలంలోని ఎల్వి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పీజీ హెచ్ఎం బృందం పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలించారు. విద్యార్థుల నోట్‌బుక్‌లు పరిశీలించి.. పలు విషయాలు తెలుసుకొని మార్కుల జాబితాను హెచ్ఎంకు అందజేశారు. బృందం సభ్యులు గీత, పోశెట్టి, నరేందర్‌రావ్, ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు శంకర్, భూమన్నయాదవ్, మాధవ్‌రావ్, సుదర్శన్, సుజాతదేవి, గంగారాణి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

జాబితా తయారు చేయండి

లక్ష్మణచాంద: పకడ్బందీగా ఓటరు జాబితా త యా రు చేయాలని తహసీల్దార్ జానకి పేర్కొన్నారు. గు రువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రా మాల్లోని బీఎల్‌వోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో మ రణించిన ఓటర్ల పేర్లు తొలగించాలన్నారు. మార్పులు, చేర్పులు సరిచేసి నూతన ఓటరు దరఖాస్తుల ను స్వీకరించి ప్రభుత్వం అనుమతి ఇచ్చినపుడు ఆ న్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అజీజ్, ఆర్ఐలు దేవిక, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై శ్రద్ధ వహించాలి

సారంగపూర్: పాఠశాల సిబ్బంది, పోషకులు విద్యార్థినులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని షీటీం, భరోసా సెంటర్ ఎస్సై సుమలత అన్నారు. గురువారం మండలంలోని జామ్ కేజీబీవీలో విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేధింపులకు గురైతే భయపడకుండా డయల్ 100, లేదా షీటీం నెంబర్ 87126 59550కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆపద ఎదురైతే టోల్‌ఫ్రీ నంబర్ 1930ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, సిబ్బంది, పీసీలు రాధిక రమాదేవి, హోంగార్డు రమాదేవి తదితరులు ఉన్నారు.

సన్మానం

ముధోల్: ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బి.రాములును తన కార్యాలయంలో గురువారం బీజేపీ నాయకులు స న్మానించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, ప్రవీణ్ దేశాయ్, దశరథ్, రమేశ్, రాజు, అనిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.